ప్రజాజ్యోతి
ఆదిలాబాద్
మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్
బుధవారం | 21 | మే | 2025 | పేజీలు: 2

## మెట్పల్లి నుండి వెళ్లే హైదరాబాద్ లగ్జరీ బస్సు తాత్కాలిక బ్రేక్

ఖానాపూర్ మే 20(ప్రజా జ్యోతి) మెట్పల్లి డిపో సూపర్ లగ్జరీ బస్‌కి ఖానాపూర్ నుండి రూట్ పర్మిషన్ లేదని నిర్మల్ డిపో అభ్యంతరం తెలపడంతో ఈ సర్వీసు తాత్కాలికంగా రేపటి నుండి నిలిపివేయడం జరుగుతుంది పర్మిషన్ కోసం ఫైల్ ఈడికి పంపించడం జరిగింది రెండు మూడు రోజుల్లో పర్మిషన్ రాగానే ఈ సర్వీసు పునః ప్రారంభం అవుతుంది కాబట్టి ప్రయాణికులు గమనించాల్సిందిగా ఆర్టీసీ సంస్థ కోరుతోంది.

# విద్యా విధానంలో సమూల మార్పులకు ప్రభుత్వం సిద్ధం



### నూతన విధానంలో విద్యార్థులకు బోధన జరుగాలి
### శిక్షణ లో ఉపాధ్యాయులు చురుకుగా పాల్గొనాలి
### జిల్లా కలెక్టర్ రాజర్షి షా



**ఆదిలాబాద్ బ్యూరో మే 20, (ప్రజా జ్యోతి)** ప్రస్తుతం విద్యా విధానం లో సమూల మార్పులు చేయడాని కి రాష్ట్ర విద్యాశాఖ సిద్ధంగా ఉందని, విద్యార్థులకు నూతన విధానం లో బోధన జరిగేలా చూడాలని, ఉపాధ్యాయులకు జరిగే శిక్షణ లో ఉపాధ్యాయు లు చురుకుగా పాల్గొనాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నా రు.జైనద్ మండల వృత్యంతర శిక్షణ కార్యక్రమం ను జిల్లా కలె క్టర్ రాజర్శి షా, జిల్లా విద్యాధి కారి ఏ. శ్రీనివాస్ రెడ్డి లు ప్రా రంభించారు.రాష్ట్ర విద్యాశాఖ ఆదేశాల మేరకు ఉమ్మడి జైన ద్ ప్రాథమిక పాఠశాల ప్రధానో పాధ్యాయులు, ఎస్ జి టి ఉ పా ధ్యాయులకు మంగళవారం నుండి 5 రోజుల వరకు వృ త్యంతర శిక్షణ కార్యక్రమం శాం తినగర్ లోని లిటిల్ ఫ్లవర్ స్కూల్ లో నిర్వహించ నున్నట్లు తెలిపారు.శిక్షణ కా ర్యక్రమం గురించి కలేక్టర్ మా ట్లాడుతూ విద్యా విధానంలో సమూల మార్పులు చేయడాని కి రాష్ట్ర విద్యాశాఖ సిద్ధం గా ఉందని, విద్యార్థులకు నూతన విధానం లో బోధన జరిగేలా చూడాలని, అందుకే పాఠశాల ప్రారంభం కు ముందే ఉపాధ్యా యుల కు శిక్షణ ను ప్రభుత్వం ఇస్తుందని అన్నారు. ఈ శిక్షణ లోఉపాధ్యాయులు చురుకుగా పాల్గొనాలని కోరారు.ఈ కార్య క్రమం లో జిల్లా విద్యాధికారి ఏ శ్రీనివాస్ రెడ్డి, మండల విద్యా ధికారి %+% శ్రీనివాస్ జిల్లా సెక్టోరి యాల్ అధికారులు జె నారా యణ, శుజాత్ ఖాన్ డీఈఓ సిసి రాజేశ్వర్ ,మండల రిసో ర్స్ పర్సన్ లు, కాంప్లెక్స్ ప్రధా నోపాధ్యాయులు, మండల ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు, ఎం ఆర్ సి సిబ్బంది పాల్గొన్నారు,

## అగ్ని ప్రమాదం.. లక్షల్లో ఆస్తి నష్టం

బాధితులకు న్యాయం అందేలా చూస్తా
పభుత్వం అధికారులు బాధితులను ఆదుకోవాలి
బోథ్, మాజీ ఎంపీపీ తుల శ్రీనివాస్





## యువత ఆద్యాత్మిక మార్గంలో పయనిస్తూ భగవంతుని సన్నిధిలో గడపాలి

### ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల శంకర్

ఆదిలాబాద్ బ్యూరో మే 20, (ప్రజాజ్యోతి) యువత ఆధ్యాత్మిక మార్గంలో పయనిస్తూ భగవంతుడి సన్ని ధిలో గడపాలని, ఆంజనేయ స్వామి కృపతో ప్రజలంతా సు భిక్షంగా జీవించాలని ఎమ్మెల్యే పాయల్ శంకర్ ఆకాంక్షించా రు. మంగళవారం ఆదిలాబాద్ లోని బంగారిగూడలో నిర్వ హించిన హనుమాన్ పల్లకి శో భయాత్ర భక్తిశ్రద్ధలతో కొనసా గింది. ఈ కార్యక్రమంలో ఎమ్మె ల్యే పాయల శంకర్ పాల్గొన్నా రు. ఈ సందర్భంగా దీక్షాపరు లు తో కలిసి భక్తి పాటలు ఆల పి స్తూ శోభాయాత్రలో పాల్గొ న్నారు. మఠాధిపతి యోగానం ద సరస్వతి సైతం ఉన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నా యకులు శ్రీనివాస్ యాదవ్, ముఖ్యరా శ్రీనివాస్, కృష్ణ, అశో క్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు





## షీ టీం స్పెషల్ ఆపరేషన్

**బాధితురాలు ఫిర్యాదు తో త న స్నేహితురాలుగా వెళ్లి రెడ్ హ్యాండెడ్ గా నిందితుడి పట్టి వేత**

**అమ్మాయిలను వారికి తెలి యకుండా ఫోటోలు తీస్తూ, వారిని వెంబడించిన వ్యక్తి అరెస్ట్**

**ఆదిలాబాద్ టు టౌన్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు**

**ఆదిలాబాద్ బ్యూరో మే 20, (ప్రజాజ్యోతి)** ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ ఆధ్వర్యం లో ఆదిలాబాద్ షీ టీం బృం దం 24 గంటలు అప్రమత్తమై విధులను నిర్వ ర్తిస్తుందని, అం దులో భాగంగానే, ఆదిలాబాద్ పట్టణానికి చెందిన మహిళ తనని బస్ స్టాప్ లో ఒక యు వకుడు వెంబడిస్తున్నాడని కా రణంతో ఆదిలాబాద్ షీ టీం బృందాన్ని సంప్రదించగా షీ టీం బృంద సభ్యులు తనతో తన మిత్రులుగా వెళ్లి స్పెషల్ ఆపరేషన్ చేసి నిందితుడైన కత్తుల్వార్ వేణు %ం/శీ% లింగన్న మెకానిక్ వృత్తి నిర్వహిస్తూ శాంతినగర్ లో నివసిస్తున్న వ్య క్తిని రెడ్ హ్యాండెడ్ గా సంఘ టన స్థలంలో ఫోటోలు తీస్తూ పట్టుబడ్డాడని షీ టీం బృంద సభ్యులు శ్రీవాణి తెలియజేశా రు. వివరాలలో నిందితుడు అమ్మాయిల ఫోటోలను వారికి తెలియకుండా తీస్తూ ఫోన్ లో ఉంచుకుంటున్న విషయాన్ని తన ఫోన్ చేసి విచారించగా తెలిసిందని తెలిపారు. నింది తునిపై షీ టీం ఫిర్యాదు చేయ గా ఆదిలాబాద్ రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ లో క్రైమ్ నెంబర్ 251/2025 తో అండర్ సెక్షన్ 78(2) ఎఫ్ బి ఎన్ ఎస్, 67 ఆఫ్ ఐ టి యాక్ట్ తో కేసు న మోదు చేసి విచారణ చేపట్టి నట్టు ఆదిలాబాద్ రెండవ పట్ట ణ సీఐ సిహెచ్ కరుణాకర రా వు తెలియజేశారు. ఈ సంద ర్భంగా మహిళలు యువతు లకు విద్యార్థినులకు ఆదిలా బాద్ షీ టీం బృందం ఎల్లవేళ లా అందుబాటులో ఉంటూ సహాయ సహకారాలు అంది స్తుందని, ఎలాంటి సహాయం కైనా 8712659953 నెంబర్ కు సంప్రదించాలని తెలిపారు. షి టీం అప్రమత్తంగా ఉంటూ క్షణాల వ్యవధిలో బాధితులకు అండగా ఉంటుందని తెలి పారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉం చబడుతూ వారి సమస్యలను పరిష్కరించబడతాయని తెలిపారు.

## అగ్ని ప్రమాదం.. లక్షల్లో ఆస్తి నష్టం

**బాధితులకు న్యాయం అందేలా చూస్తా**

**పభుత్వం అధికారులు బాధితులను ఆదుకోవాలి**

**బోథ్, మాజీ ఎంపీపీ తుల శ్రీనివాస్**

**బోథ్, మే 20 (ప్రజా జ్యోతి)** సోనాల మండల కేంద్రంలో రెంజల్ల. సుదర్శన్, రమణ అనే వ్యక్తులకు సంబంధించిన వ్యవసాయ పశువుల ఇంటికి అగ్నిప్రమాదం సంభవించి ఆస్తి నష్టపోయినట్లుగా బాధితులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా బోథ్ మాజీ ఎంపీపీ తుల శ్రీనివాస్ మంగళవారం ప్రమాదం జరిగిన స్థలాన్ని పరిశీలించారు. అనంతరం బాధితులకు మనో ధైర్యాన్ని ఇచ్చారు. అలాగే దాదాపు పది లక్షల వరకు ఆస్తి నష్టం జరిగినట్టు తెలుసుకున్నారు. దీంతో తుల శ్రీనివాస్ మాట్లాడుతూ సంబంధిత అధికారులతో, అదేవిధంగా స్థానిక ఎమ్మెల్యే అనిల్ జాదవ్ సహకారంతో ప్రభుత్వం ద్వారా న్యాయం జరిగేలా చూస్తా అని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ముఖ్యంగా బాధిత కుటుంబాలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని, ప్రభుత్వాన్ని కోరారు. అంతేకాకుండా బోథ్ సోనాల మండల కేంద్రాలలో అగ్నిమాప కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇదే క్రమంలో అగ్ని ప్రమాదం సంభవించిన స్థలానికి అనుకొని ఉన్నటువంటి కాండ్లి అభిలాష్ ఇంటిని కూడా పరిశీలించి ప్రభుత్వం ద్వారా సహాయం అందాల చూస్తానన్నారు. ఈ కార్యక్రమంలో సోనాల బిఆర్ఎస్ యువ నాయకులు సుధీర్ రెడ్డి, అభిలాష్, సోషల్ మీడియా కన్వీనర్ భీంరావ్ పాటిల్, గ్రామ అధ్యక్షుడు మనేశ్వర్ సోమన్న, నాయకులు చిలుకూరు నరేందర్. పాల్గొన్నారు.

# రైతులకు విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉంచాలి

**బ్లాక్ మార్కెటింగ్, నఖిలీ విక్ర యం చేస్తే కటిన చర్యలు.. జిల్లా కలెక్టర్ రాజర్షి షా**

**ఆదిలాబాద్ బ్యూరో మే 20, (ప్రజాజ్యోతి)** విత్తన డీలర్లు రైతులకు సరిప డా విత్తనాలు, ఎరువులు అం దుబాటులో ఉంచాలని, బ్లాక్ మార్కెటింగ్, నఖిలీ విక్ర యా లు చేస్తే కటిన చర్యలు తీసు కుంటామని జిల్లా కలెక్టర్ రాజ ర్షి షా హెచ్చరించారు.నేషనల్ ఫర్టీలైజర్స్ లిమిటెడ్ రిటైలర్ శిక్షణ కార్యక్రమంలో పిఓ ఎస్ పరికరాలు, స్టాక్ లిక్విడిటేశన్ వినియోగం లో భాగంగా మంగ ళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథి గా హాజరయ్యారు. ఈ సంద ర్భంగా జిల్లా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ కొత్త ఎల్ 1 ఈ పాస్ యంత్రాల పంపిణీ కార్య క్రమంలో జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా విచ్చేసి, ఎరువుల డీ లర్లకు యంత్రాలు పంపిణీ చేశారు. నేషనల్ ఫెర్టిలైజర్ కం పెనీ ద్వారా జిల్లాలోని ఎరువు ల డీలర్లకు ఈ యంత్రాలను అందించారు . ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజర్షి షా డీలర్ లను నుద్దేశించి మాట్లాడుతూ డీలర్లు అందరూ రైతులకు వి త్తనాలు, ఎరువులు అందుబా టులో ఉంచాలని తెలిపారు. బ్లాక్ మార్కెటింగ్ చేయటం, ఇతర రాష్ట్రాల వారికి అమ్మ టం చేసినట్లయితే కఠిన చర్య లు తీసుకోవట%శీ% జరుగుతుం దని, ఈ పాస్ యంత్రాల ద్వా రా ఎరువుల అమ్మకాలు చే స్తూ, రోజు వారిగా రికార్డ్స్ అప్డే ట్ చేసుకోవాలన్నారు. నిషేధిం చ బడిన మిక్సర్ ఎరువులు, బిటి-3 లేదా కలుపు



మందును తట్టుకునే పత్తి విత్తనాలను అ మ్మడానికి వీలు లేదని స్పష్టం చేశారు.డీలర్లు దుకాణాల వద్ద స్టాక్ వివరాలు టాస్క్ ఫోర్స్ సభ్యుల వివరాలు ప్రదర్శించా లని ఆన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా వ్యవసాయ అధికారి జి.శ్రీదర్ స్వామి, ఇచ్చోడ ఏడిఏ రామ క్రిష్ణ, సాంకేతిక వ్యవసాయ అధికారి విశ్వా మిత్ర, నేషనల్ ఫెర్టిలైజర్ కం పెనీ ప్రతినిధులు వంశీ కృష్ణ, మారుతి, మండల వ్యవసాయ అధికారులు, డీలర్లు పాల్గొ న్నారు.

# సింగిల్ యూసేజ్ ప్లాస్టిక్ నిషేధాన్ని పకడ్బందీగా అమలు చేయాలి

**అభిలాష అభినవ్**

**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,మే20 ,( ప్రజాజ్యోతి).** జిల్లాలో సింగిల్ యూసేజ్ ప్లాస్టిక్ వినియోగంపై నిషేధాన్ని కఠినంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ప్లాస్టిక్ నిషేధంపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పర్యావరణాన్ని ప్లాస్టిక్ తీవ్రంగా ప్రభావితం చేస్తోందని, ఇది మానవాళి ఆరోగ్యానికి మాత్రమే కాకుండా ఇతర జీవరాశులకు కూడా ముప్పుగా మారిందని కలెక్టర్ ఆందోళన వ్యక్తం చేశారు. 120 మైక్రాన్ల కన్నా తక్కువ మందం ఉన్న ప్లాస్టిక్ వస్తువుల వాడకాన్ని పూర్తిగా నిషేధించాలని సూచించారు. జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీల్లో స్టీల్ బ్యాంకులను ఏర్పాటు చేసి ప్లాస్టిక్ ఉపయోగాన్ని తగ్గించాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్లాస్టిక్ వినియోగాన్ని నివారించేందుకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, మహిళా స్వయం సహాయక సంఘాల సహకారంతో ఈ కార్యాచరణను ముందుకు తీసుకెళ్లాలని తెలిపారు. పంచాయతీ స్థాయిలో ప్లాస్టిక్ నిషేధానికి అనుగుణంగా తీర్మానాలు చేయాలని పేర్కొన్నారు. ప్లాస్టిక్ వస్తువులను వేరుగా సేకరించి సెగ్రిగేషన్ చేయాలని, కలెక్టరేట్‌లో ఇప్పటికే స్టీల్ నీళ్ల సీసాలను వినియోగంలోకి తీసుకొచ్చామని వివరించారు. నిషేధిత ప్లాస్టిక్ వస్తువుల తయారీ, విక్రయంపై కఠిన చర్యలు తీసుకోవాలని, ఉల్లంఘించిన వారికి జరిమానాలు, వ్యాపార లైసెన్సులను రద్దు చేయడం సహా చట్టపరమైన చర్యలకు వెనుకాడరాదని



అధికారులను హెచ్చరించారు. ప్లాస్టిక్ నిషేధానికి కృషి చేస్తున్న సంస్థలను గుర్తించి ప్రోత్సహించాలని సూచించారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో మహిళా సంఘాలు, యువజన సంఘాలు, ప్రజాప్రతినిధులతో కలిసి గ్రామ సభలు నిర్వహించి ప్రజల్లో చైతన్యం పెంచాలని అన్నారు. ప్లాస్టిక్‌కు ప్రత్యామ్నాయంగా జూట్, పేపర్ సంచుల తయారీ కేంద్రాలను మహిళా సంఘాలచే ఏర్పాటు చేయాలని సూచించారు. రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని పరిశుద్ధ నిర్వహణను మెరుగుపరచాలని, దోమల నియంత్రణకు ఫాగింగ్ యంత్రాలను సిద్ధంగా ఉంచాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, ఆర్డీఓలు రత్నాకళ్యాణి, కోమల్ రెడ్డి, జడ్పి సి ఈ ఓ గోవింద్, డి ఆర్ డి ఓ విజయలక్ష్మి, డి పి ఓ శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్లు, జగదీశ్వర్ గౌడ్, రాజేష్ కుమార్, ఎంపీ డివో లు, తదితరులు పాల్గొన్నారు.

# అటవీ అధికారుల అక్రమ వసూళ్లు

**ఎమ్మెల్యేను బురిడీ కొట్టించి భారీ అక్రమానికి తెరలేపిన అధికారులు**

**అటవీ అధికారుల తీరుపై మండిపడ్డ కలెక్టర్ కుమార్ దీపక్**



**ప్రజాజ్యోతి మే 20(చెన్నూరు)** టోల్ పేరిట అటవీ అధికారులు అక్రమ వసూళ్లకు పాల్పడిన వ్యవహారం దుమారం రేపింది. మంచిర్యాల జిల్లా చెన్నూరు మండలం కిష్టంపేట గ్రామ సమీపంతో పాటు కోటపల్లి మండలం పార్పల్లి గ్రామ సమీపంలో అటవీ అధికారులు సరస్వతీ పుష్కరాల నేపథ్యంలో భారీ అక్రమానికి తెర లేపి, చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి వంటి నాయకున్ని బురిడీ కొట్టించి సామాన్య ప్రజలను దోచుకుంటున్నారు. గత కొంత కాలం క్రితం కిష్టంపేట, పార్పల్లి గ్రామాల సమీపాల్లో ఏర్పాటు చేస్తున్న అటవీ టోల్ గేట్ల ద్వారా కేవలం ఇతర ప్రాంతాల నుండి వచ్చే భారీ వాహనాలకు మాత్రమే టోల్ ఛార్జ్ వసూలు చేస్తామని ప్రజలను మభ్యపెట్టిన అటవీ అధికారులు నేడు స్థానిక బొలెరో, కార్లు వంటి వాహనాలకు సైతం టోల్ ఛార్జ్ వసూలు చేయడంపై అసహనం వ్యక్తం చేస్తున్నారు. స్థానిక ఎమ్మెల్యే వివేక్ ను పావుగా వాడుకొని టోల్ గేట్ ప్రారంభించి సామాన్యులను దోచుకోవడంపై స్థానికంగా అటవీ అధికారుల తీరుపై మండి పడుతున్నారు. ఇతర ప్రాంతాల నుండి వచ్చే భారీ వాహనాలతో పాటు ఇసుక లారీలకు టోల్ వసూలు చేయాలనే నిబంధనలు ఉన్నప్పటికీ, సామాన్యులపై సైతం టోల్ భారం మోపడం సబబు కాదని స్థానికులు వ్యతిరేకిస్తున్నారు. విషయం తెలిసిన బీజేపీ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ అటవీ టోల్ గేట్లను సందర్శించి, కనీస వసతులు ఏర్పాటు లేకుండా టోల్ ఎలా వసూలు చేస్తారని అటవీ అధికారుల తీరుపై మండిపడ్డారు. నిబంధనలకు విరుద్ధంగా సామాన్యుల వద్ద టోల్ వసూలు చేయడం సమంజసం కాదని, ఇతర ప్రాంతాల నుండి వచ్చే భారీ వాహనాలకు మాత్రమే టోల్ ఛార్జ్ వసూలు చేయాలనే నిబంధన ఉన్నప్పటికీ, సరస్వతీ పుష్కరాల నేపథ్యంలో అటవీ అధికారులు సామాన్య ప్రజలను దోచుకోవడం ఆపాలని, నిబంధనలకు విరుద్ధంగా టోల్ పేరున సామాన్యులను దోచుకుంటున్న వారిపై సంబంధిత అధికారులు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వెంకటేశ్వర్ గౌడ్ కోరారు.

**నిబంధనల ప్రకారమే అటవీ టోల్ ఛార్జ్ వసూలు చేయాలి: కుమార్ దీపక్, కలెక్టర్ మంచిర్యాల**

ఇతర ప్రాంతాల నుండి వచ్చే భారీ వాహనాలతో పాటు ఇసుక లారీ వద్ద మాత్రమే అటవీ టోల్ ఛార్జ్ వసూలు చేయాలి. స్థానిక వాహనాలతో పాటు బొలెరో, కారు వంటి వాహనాల వద్ద అటవీ టోల్ ఛార్జ్ వసూలు చేయడం నిబంధనలకు విరుద్ధం. అటవీ టోల్ పేరిట అక్రమ వసూళ్లకు పాల్పడితే కారకులపై కఠిన చర్యలు తీసుకుంటాం.



## పల్లెలో రాత్రి పగలు తేడా లేకుండా మట్టి మాపియా

**పల్లె ప్రజలకు కంటి నిండా నిద్రా కరువు**

**ట్రాక్టర్ల శబ్దాలకు ఉల్లికి పడుతున్న చిన్న పిల్లలు**

**వాహనాల అతి వేగంతో పల్లె ప్రజల ఆందోళన**

**కొమురం భీం జిల్లా ప్రతినిధి మే 20 ప్రజా జ్యోతి** కొమురం బీమ్ ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలం కిరిడి గ్రామంలో యతాచగా కొనసగిన మట్టి మాపియా జేసిబి లతో రాత్రి పగలు తేడాలేకుండా మట్టి మాపియా దీనిపై రెవన్యూ తహసీల్దార్ ని ప్రజా జ్యోతి తెలుగు దినపత్రిక వివరణ కోరగా మాకు ఇలాంటి సమాచారం అందించకుండా నిర్వహిస్తున్న మట్టి మాఫియా పై తక్షణమే చర్యలు చేపడతామని మట్టి మాఫియా జరిగిన చోట విచారణ చేపట్టి చట్టపర చర్యలు తీసుకుంటామన్నారు